క్లుప్తంగా

బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న చంద్రశేఖర్‌జీ, వినోద్‌రావు

ఖమ్మంమామిళ్లగూడెం: ఖమ్మం గుంటి మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సంఘటన్ చంద్రశేఖర్‌జీతో పాటు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మార్తినేని ధర్మారావు, గల్లా సత్యనారాయణ, ప్రభారి శ్రీకాంత్, నరేందర్, అల్లిక అంజయ్య, నున్నా రవి, శ్యామ్‌రాథోడ్, గెంటేల విద్యాసాగర్, కిరణ్, రవీందర్, ఏపూరి నాగేశ్వరరావు, సాయిరాం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో వివాదం..

నేలకొండపల్లి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం హోంగార్డుకు ఓ విలేకరికి వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచార సేకరణ కోసం వెళ్లే తమను అవమానించే విధంగా హోంగార్డు శ్రీను ప్రవర్తించాడని.. సదరు విలేకరి ఆరోపిస్తూ.. సీపీ, ఏసీపీలకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా అనవసరంగా తమ విధులను అడ్డుకుని, దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడాడని హోంగార్డు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరిపై ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఎస్‌ఐ తోట నాగరాజును వివరణ కోరగా.. హోంగార్డు శ్రీను మాత్రమే ఫిర్యాదు చేశారని, ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏడుగురిపై కేసు నమోదు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారం ఘర్షణ ఘటనకు సంబంధించి ఏడుగురుపై కేసు నమోదు చేసినట్లు నేలకొండపల్లి ఎస్‌ఐ తోట నాగరాజు తెలిపారు. గ్రామంలో అంకమ్మ జాతర వద్ద ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణకు ప్రధాన కారణమైన వారిలో తొలుత ఏడుగురుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సమగ్రంగా విచారించి మిగతా వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం వారిని బైండోవర్ చేయనున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

4 నుంచి క్రికెట్ పోటీలు

రఘునాథపాలెం: మండలంలోని జీకే బంజరలో ఈ నెల 4 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని బీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.1000 ఉంటుందని, తొలి బహుమతి రూ.20,116, ద్వితీయ బహుమతి రూ.10,116, తృతీయ బహుమతి రూ.5,116, అందిస్తామని వివరించారు. క్రీడాకారులు ఎవరి కిట్టు వారే తెచ్చుకోవాలని సూచించారు.

'యూనిటీ ఆఫ్ మాల' కమిటీ ఎన్నిక

కామేపల్లి: యూనిటీ ఆఫ్ మాల మండలస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జాస్తిపల్లిలో జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కనకరాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా కమిటీ అధ్యక్షుడిగా ఉల్లోజు రమేష్, గౌరవ అధ్యక్షుడిగా ఆమదాల ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆమడాల రవి, ప్రధాన కార్యదర్శిగా కాశీమల్ల కల్యాణ్‌చక్రవర్తి, ఉపాధ్యక్షుడిగా దోమల కిరణ్, గుండ్ల రవి, సహాయ కార్యదర్శులుగా ఉబ్బెన నాగార్జున, గంపల నాగమణి, మేక ప్రతాప్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఓం భీం బుష్
వినోద	టిల్లు స్క్వేర్
సాయిరాం	గాడ్జిల్లా
ఆదిత్య	రజాకార్
శ్రీనివాస	టిల్లు స్క్వేర్
సుందర్	ది గోట్ లైఫ్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	5
వంకాయ	16		20
బెండకాయ	16	పాలకూర	2
పచ్చిమిర్చి	34		10
కాకర	40	చుక్కకూర	2
క్యాప్సికం	70		10
బీర	46	తోటకూర	2
దొండ	18		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	100		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	30		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		30
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	40		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

ఆనందంగా ఈస్టర్..

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు
- క్రీస్తు పునరుత్థానం చెందాడని సందేశాలు

ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచాడని (పునరుత్థానం) భావించే రోజుగా ఆదివారం జిల్లావ్యాప్తంగా క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. శనివారం అర్ధ రాత్రి నుంచే క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి బైబిల్‌ను చేతబూని కుటుంబ సమేతంగా చర్చిలు, ప్రార్థనా మందిరాలకు చేరుకున్న క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్‌సీఎం, సీఎస్‌ఐ, గుడ్ షెఫర్డ్ తదితర చర్చిల్లో వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఏసు క్రీస్తు మరణాన్ని జయించాడని, సమాధి ఆయనను శాశ్వతంగా బంధించలేక పోయిందని క్రైస్తవ మతపెద్దలు వివరించారు. ఆర్కెస్ట్రా, వాయిద్యాలతో కూడిన గీతాలాపనలు అలరించాయి. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు.

-ఖమ్మంగాంధీచౌక్


ఆర్సీఎం చర్చిలో మతగురువు బోధనలు వింటున్న క్రైస్తవులు (ఇన్‌సెట్) సందేశమిస్తున్న ఫాదర్


మౌంట్‌ఫోర్టు చర్చిలో గీతాలు ఆలపిస్తున్న బృందం


బైబిల్ చదువుతున్న క్రైస్తవులు


ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


భక్తులను దీవిస్తున్న మత పెద్ద

ఖమ్మం మార్కెటే దిక్కా..?

నత్తనడకన మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు

- రూ.19.9 కోట్లతో నిర్మాణ పనులకు శ్రీకారం
- ఐదేళ్లుగా పనుల్లో కానరాని పురోగతి
- మంత్రి హెచ్చరించినా ముందుకు సాగని వైనం
- అసహనం వ్యక్తం చేస్తున్న రైతాంగం


పిల్లర్ల దశలోనే ఉన్న మార్కెట్ నిర్మాణ పనులు

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గం రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018లో మద్దులపల్లి వద్ద మోడల్ వ్యవసాయ మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ నిర్మాణ పనులకు 24 ఎకరాల భూమితో పాటు మొత్తం రూ.19.9 కోట్లు కేటాయించి నాటి మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కూడా చేశారు. ఈ నేపథ్యాన మార్కెట్‌కు రైతులు పంట ఉత్పత్తులను తరలించుకోవడానికి ఆటోనగర్ నుంచి మార్కెట్ ప్రాంతం సమీపానికి, అక్కడి నుంచి పొన్నేకల్ వరకు బీటీ రహదారి కూడా మంజూరు చేశారు. అయితే రెండేళ్లలోపే నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తామని సభ సాక్షిగా అప్పటి ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారు. కానీ, హామీ ఇచ్చిన పాలకులు మారి కొత్త ప్రభుత్వం రావడంతో పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి.

ఐదేళ్లుగా జాప్యం..

మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించి అయిదేళ్లవుతోంది. అయినా పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. ఇదే విషయమై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా మార్కెట్ పనులను పరిశీలించి, పనుల విషయంలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అయినా అధికారుల్లో మార్పు లేదు.. పనుల్లో పురోగతి లేదు.

దగ్గరపడుతున్న గడువు..

రెండోసారి టెండర్‌లో పనుల పూర్తికి ప్రభుత్వం విధించిన గడువు మరో ఆరు నెలలైతే పూర్తవుతుంది. అయితే ఈ లోపే పనులు పూర్తి కావాలంటే రెట్టింపు వేగంతో చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం నడుస్తున్న పనుల్లో చాలా జాప్యం జరుగుతుండటంతో సకాలంలో పూర్తయ్యేటట్లు కనబడడం లేదు. ఇప్పుడు వేసవి కాలం కాబట్టి ఈ మూడు నెలలు పనులకు వాతావరణం అనువుగా ఉంటుంది.

ఈ ఖరీఫ్‌కైనా పూర్తయ్యేనా?

రైతులు పండించిన పంట ఉత్పత్తులను ప్రస్తుతం ఖమ్మంలో ఉన్న వ్యవసాయ మార్కెట్‌లో రైతులు అమ్ముకుంటున్నారు. దీంతో వ్యయప్రయాసాలతో పాటు సమయం కూడా ఎక్కువ పడుతోంది. పాలేరు నియోజకవర్గంతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు చెందిన రైతులకు ఈ మార్కెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే భావనతో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులు మొదలు పెట్టారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా మార్కెట్ మాత్రం రైతులకు అందుబాటులోకి రాకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కేవలం 35 శాతం పనులు మాత్రమే జరిగాయి. ఈ ఖరీఫ్ సీజన్‌కైనా మార్కెట్ అందుబాటులోకి తేవాలని, మంత్రులు మరోమారు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

ప్రశాంతమైన జీవనం సాగించాలి


ఏఎస్‌ఐ దంపతులను సన్మానిస్తున్న ఏసీపీ, సీఐ


సత్తార్‌ను సత్కరిస్తున్న ఏసీపీ ప్రసన్నకుమార్

రఘునాథపాలెం: ఉద్యోగ విరమణ పొందినవారు కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవనం సాగించాలని నగర ఏసీపీ రమణమూర్తి సూచించారు. ఆదివారం రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఏఎస్‌ఐ) దుస్సా వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో మాట్లాడారు. 40 ఏళ్ల సర్వీసును పూర్తిచేసుకుని పనిచేసిన ప్రాంతాల్లో తోటి ఉద్యోగులు, ప్రజలతో మమేకమై విధులు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ శ్రీహరి, ఎస్‌ఐ సురేశ్, సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఎస్‌ఐకి సన్మానం

ఖమ్మంక్రైం: ఉద్యోగ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐ సత్తార్‌ను ఆదివారం స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్నకుమార్ సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఏసీపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఐ హనూక్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ


కిట్లు పంపిణీ చేస్తున్న విజేత

ఖమ్మంమామిళ్లగూడెం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని విజేత ఫౌండేషన్ అధినేత్రి, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో 65 మంది ముస్లిం మహిళలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక నుంచి ప్రతి రంజాన్ మాసంలో తనవంతుగా రంజాన్ కిట్లు పంపిణీ చేస్తానని తెలిపారు.

గోళ్లపాడులో వైద్యశిబిరం

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడులో హైదరాబాద్‌కు చెందిన అవేర్ వైద్యశాలలు, హోమియో డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా హోమియో వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 279 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ

కామేపల్లి: మండలంలోని ముచ్చర్లకు చెందిన మాజీ ఎంపీటీసీ శతకోటి వీరనాగులుయాదవ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వీరనాగులు చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన గ్రామాభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. కామేపల్లి పీఏసీఎస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబుతో పాటు షేక్ ఫత్తేమహ్మద్, దొడ్డ వేణు, సిరిపురపు రవి, రాయల ఉపేందర్, కాత్రాల వీరబాబు తదితరులు కూడా నివాళులర్పించారు.

ఘనంగా తిరుతమ్మ జాతర


పూజలు చేస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని గుదిమళ్లలో ఆదివారం తిరుపతమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు.

ఊరంతా 'ఉప్పలమ్మ'

కూసుమంచి: మండలంలోని నర్సింహులగూడెంలో ఆదివారం సుమారు 100 కుటుంబాల వారు ఉప్పలమ్మ పండుగ జరుపుకున్నారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. యాదవ, ముదిరాజ్ కులాలకు చెందిన కుటుంబాల వారు ఉగాదికి ముందు ఒకే సారి ఉప్పలమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు.

అనసూయమ్మ ఆశయ సాధనకు కృషి


సంస్మరణ సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

తిరుమలాయపాలెం: తాను జీవించి ఉన్నంతకాలం కమ్యూనిస్టుగా బతికిన దొండేటి అనసూయమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని పిండిప్రోలులో దొండేటి అనసూయమ్మ సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. అనసూయమ్మ అడుగు జాడల్లో నడవటమంటే మతోన్మాద పార్టీలను ఓడించడమేనని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయాలు తెలియకుండానే మనుషుల మధ్య చిచ్చు పెడుతున్నాయని, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, ఆ మార్గంలో పయనించకుండా కమ్యూనిస్టు మార్గం వైపు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ మార్పునకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పలుపార్టీలు, సంఘాల నాయకులు జి.నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్‌డీ జియాఉద్దీన్, షేక్ బషీరుద్దీన్, శ్రీను, రాజేశ్వరి, సతీశ్, షరీఫ్, ఉన్న రాజశేఖర్, దొండేటి శ్రీనివాసరావు, దొడ్డ లింగస్వామి అంగిరేకుల నర్సయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు, ఎడ్లపల్లి నవీన్, రాయల రాజా తదితరులు పాల్గొన్నారు.

'జయవిలాసిని' బ్రోచర్ల విడుదల


బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న సంస్థ బాధ్యులు

ఖమ్మంరూరల్: మండలంలోని తెల్దార్‌పల్లిలో జయవిలాసిని డెవలపర్స్, కన్‌స్ట్రక్షన్స్, వాసుదేవా ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆయా సంస్థల చైర్మన్, ఎండీ డాక్టర్ కుంచపు రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు మంచి ధరకు, అన్ని అనుమతులతో కూడిన స్థలాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వాసుదేవా, సైదులు, జానీమియా, హీర్, రామకృష్ణారెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..



మాట్లాడుతున్న జంగం రాంచందర్

ఖమ్మంమామిళ్లగూడెం: వెలుగుమట్లలోని వినోబా నవోదయకాలనీ పేద ప్రజల ఇళ్లకు కరెంటుతో పాటు నీటి కుళాయిలను తక్షణమే ఏర్పాటు చేయాలని గ్రామీణ పేదల సంఘం బాధ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఇళ్ల స్థలాల కమిటీ అధ్యక్షుడు జంగం రాంచందర్ మాట్లాడుతూ.. సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుంజ కృష్ణయ్య, కొట్టె బాసు, నరాటి చంద్రమోహన్, షేక్ అనీఫా, గడ్డి వెంకటనర్సమ్మ, ఆవుల శిరీష, కల్తీ పద్మ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి


మాట్లాడుతున్న మస్తాన్

తిరుమలాయపాలెం: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తిప్పారెడ్డిరెడ్డిగూడెంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడారు. రూ.5,600 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించకుండా ఎలక్షన్ల వైపు మళ్లిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనబడుతోందని, హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులు స్కాలర్‌షిప్ రాక మెనూ బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పవన్, చింటూ, మల్లేశ్, నిఖిల్ పాల్గొన్నారు.

నగరంలో మాజీ మంత్రి పర్యటన


నివాళులర్పిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రముఖ సీఏ మందా కృష్ణా తల్లి పొట్లూరి శేషకుమారి మృతికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం వారి నివాసానికి వెళ్లి మంద కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, వల్లభనేని రామారావు, కాటా సత్యనారాయణ బాబ్జీ, గోలి అనూప్ తదితరులు ఉన్నారు.

పలువురికి పరామర్శ

నగరంలోని పలు కుటుంబాలను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించారు. ఆదివారం ఆయన పీఎస్‌ఆర్ రోడ్డులోని దిలీప్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. సీమ ఫ్యాన్సీ అధినేత మొహ్మద్ షర్ఫుద్దీన్ ఇటీవలే మృతి చెందగా గట్టయ్యసెంటర్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

గృహ ప్రవేశానికి హాజరు..

రఘునాథపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆదివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. కేవీ బంజర గ్రామంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరునాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు బీఆర్‌ఎస్ నాయకులను కలిసి మాట్లాడారు.

'నవోదయ'కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక


మల్లీశ్వరి


భార్గవ్

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల శ్రీసాయి వివేక భారతి స్కూల్ విద్యార్థులు పాలేరు నవోదయ విద్యాలయలో సీట్లు సాధించారు. జాస్తిపల్లికి చెందిన గండికోట మల్లీశ్వరి, బండిపాడుకు చెందిన గుగులోత్ భార్గవ్ సీట్లు సాధించారని హెచ్‌ఎం కొమ్మినేని రాజ్యలక్ష్మి, కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

శుభాకాంక్షలు తెలిపిన వద్దిరాజు


శుభాకాంక్షలు చెబుతున్న వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మంమయూరిసెంటర్: వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన అభిమాని మహ్మద్ క్లారును ఆశీర్వదించారు. ఆదివారం క్లారు జన్మదినం కావడంతో శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో పాల్వంచ రాజేశ్, మద్దెల భానుప్రతాప్, పగడాల రవి, గుమ్మడెల్లి హరీశ్, అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నామా వాహనం తనిఖీ


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

కూసుమంచి: జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో ఆదివారం హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు వాహనాన్ని ఉద్యోగులు తనిఖీ చేశారు. వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపించారు. ఈ వాహనంలో నామాతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957